కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 12పేజీలు



## ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సూర్య జూలపల్లి



(వివరాలు 2లో)

# విడిసీల ఇష్టారాజ్యం.. అక్రమార్జనకు ఆజ్యం



- గ్రామాల్లో అనాధికార పాలన.. ప్రభుత్వ ఆదాయానికి గండి
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు రూపకల్పన.
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికార ఘనం

**సూర్య,రాయికల్**

గ్రామాల్లో అనాధికార పాలన రాజ్యమేలుతోంది. అక్రమార్జనకు ఆజ్యం పోస్తూ, వీడిసీల ఇష్టారాజ్యం కొనసాగుతుంది.జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో విడిసిల ఆధిపత్యం గ్రామాల్లో ప్రజా పాలనకు సమాంతర వ్యవస్థ నడిపిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికార ఘనం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా, గ్రామాల అభివృద్ధి స్థానిక సంస్థలకు రాజ్యాంగం బాధ్యతలు అప్పగించగా, దానికి విరుద్ధంగా గ్రామాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ,గ్రామాల అభివృద్ధి పేరుతో వేలంపాటలు నిర్వహిస్తూ, విడిసిల పేరిట

(మిగతా 2లో)



## కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్

# డ్రామాలాడుతున్నారు

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

- కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యంవల్లే మేడిగడ్డకు ఈ దుస్థితి
- కాంగ్రెస్ హామీలను తక్షణమే అమలు చేయండి
- నేషనల్ డ్యాం సెఫ్టీ అథారిటీ నివేదిక వివరాల వెల్లడి
- విజయవంతంగా ముగిసిన తొలిదశ ప్రజాహిత యాత్ర

**సూర్య వేములవాడ**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డ్రామాలాడుతూ ప్రజలను దారి మళ్లిస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యముందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదిక

(మిగతా 2లో)



## బ్రహ్మోత్సవ ప్రారంభ కార్యక్రమాలకు

# అంకురార్పణ

- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా బ్రహ్మోత్సవ ప్రారంభ కార్యక్రమాలకు రాష్ట్ర బీసీ ,రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అంకురార్పణ చేసినారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,ప్రజలు పాల్గొన్నారు.





## విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది

# కళాశాల క్యాంపస్

- ఒకరినొకరు సోదర భావం కలిగి ఉండాలి
- ర్యాగింగ్ శిక్షార్హమైన నేరం
- రామగుండం సిపి శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**





ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, క్యాంపస్‌ను ఒక దేవాలయంగా చూడాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఇక్కడి మెడికో విద్యార్థులను కోరారు. ఈ మేరకు గురువారం ఇక్కడి

(మిగతా 2లో)

# దేశవ్యాప్త సమ్మె లో కాంట్రాక్టు కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలి



**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మె, భారత్ బంద్ లో కాంట్రాక్టు కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ అన్నారు. ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని జోన్-3 లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో కలిసి సమ్మె కి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి అశోక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేస్తూ దేశాన్ని పెట్టుబడిదారులైన అంబానీ ఆదాని లాంటి వారికి తాకట్టు పెడుతున్నాడని అన్నారు. దేశంలో రామమందిరం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 16 న సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. మోడీ సర్కార్ చేపట్టిన సంస్కరణలు ప్రజలపై కార్మికుల పై రైతులపై మోయలేని భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ వారికి కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. 44. కార్మిక లేబర్ చట్టాలను మార్చి యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని అన్నారు. 13 నెలలు రైతు వ్యతిరేక చట్టాలపై ఢిల్లీ నడి ఒడ్డున రైతులు విరోచితమైన పోరాటం నిర్వహించారని, రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మె విజయవంతం కై సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు వివిధ రంగాలలో పనిచేసే సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రజలు సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాటోత్ దేశాయి నాయక్, డివిజన్ ఉపాధ్యక్షులు జీ.రాము, ఎస్. వెంకటేష్, ఎం.రవి,డి.పద్మ, సతీష్, నీలమ్మ, రాంబాయి, శ్రీను,రాంరెడ్డి పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మాణం త్వరితగతిన చేపట్టండి.

**- తహసిల్దార్ జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామంలో రూ 2 లక్షల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో చేపట్టే జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని ఏ ఈ జగదీష్ కు కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్, గంగారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎండి జాహెద్ పాషా సూచించారు. గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించి పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు, పాములు, క్రిమి కీటకాలు పాఠశాల ఆవరణలోకి రావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు దృష్టికి తీసుకురాగా వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ గ్రామస్తులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల ఏడు నుండి నేటి వరకు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో నిర్వర్తించామన్నారు. ఎప్పుడైనా పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కదురు మానస సతీష్,పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అందరికీ అభిమానమైన వ్యక్తి జబ్బార్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అందరికీ అభిమానమైన వ్యక్తి సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ అని సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకుడు కన్నాల వాస్తవ్యుడు ఖాలిక్ అన్నారు. జబ్బర్ ఖాన్ కు ఇటీవల ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో నిర్వహించిన బిట్ బిట్ అకాడమీ వారు 2024 ఉత్తమ విలేకరిగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. దీంతో గుండారం గ్రామంలో పాలకుర్తి మండలం కన్నాల గ్రామం కి చెందిన మైనార్టీలు జబ్బార్ ఖాన్ ను పూలమాల వేసి స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాలిక్ మాట్లాడుతూ జబ్బార్ ఖాన్ ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు తీసుకోవాలని 30 సంవత్సరాల పాత్రికేయ వృత్తిలో అందరికీ కలుపుగోలుగా ఉండే వ్యక్తి జబ్బార్ ఖాన్ అని అన్నారు. ప్రేమతో పిలిచే జబ్బర్ ఖాన్ ప్రజలకు మరింత సేవ చేయాలని ఖలిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ మాజీ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ సాబీర్ భాష, మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు డిష్ ఖదీర్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ స్వామి విగ్రహప్రతిస్థాపన మహోత్సవం...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని సబ్బితం గ్రామంలో సీతారామా ంజనేయ స్వామి విగ్రహ ప్రతిస్థాపన మహోత్సవం అంగరంగ వైభ వంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, యువకులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అగ్రిటెక్ సౌత్ 2024 ఎగ్జిబిషన్ ఆహ్వానం ...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఫిబ్రవరి 16 నుండి 18 వరకు హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అగ్రిటెక్ సౌత్ -2024 ఎగ్జిబిషన్, సదస్సుకు రైతులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ.) ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని రైతులకు పరిచయం చేయడానికి సదస్సు నిర్వహిస్తున్నట్లు అగ్రిటెక్ సౌత్-2024 లో వ్యవసాయ ఉత్పత్తులు వాటి పెంపకం, పునరుత్పత్తి వ్యవసాయం, పశు సంరక్షణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పోషక భద్రత, ఉద్యాన పంటలు, సమీకృత వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పావన సంస్థలు, అగ్రి స్టార్టప్ ల గురించి చర్చలు జరుగుతాయని, సంస్థల సాంకేతిక అభివృద్ధి ప్రదర్శన ఎగ్జిబిషన్లో ఉంటుందని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయ పరికరాలు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికత లపై రెండు రోజులపాటు కాన్ఫరెన్స్ సెషన్స్ ఉంటాయని, అగ్రిటెక్ సౌత్ 2024 సందర్శించడానికి రైతులను సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకుని జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో రైతులు సందర్శించాలని, మరిన్ని వివరాల కోసం డానియల్ జార్జ్ సెల్ : 9849114758, ప్రణీత సెల్ 9849470365 లను సంప్రదించాలని తెలిపారు.

## పత్తి కొనుగోలులో సమస్యలు లేకుండా చూడాలి...

**-శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ లో పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా పత్తిని కొనుగోలు చేయాలనీ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు పెద్దపల్లి పత్తి మార్కెట్ ను సందర్శించి, పత్తి రైతుల సమస్యలను శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మార్కెట్ లో ఉన్న పత్తిని పరిశీలించి అధికారులతో మరియు ఆర్తిదారులతో మాట్లాడి తొందరగా రైతుల పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అలాగే రైతులకు సరైన పంటలు పండించేలా అవగాహన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూగ్గిళ్ల మల్లయ్య,భూషణవేణి సురేష్ గౌడ్,భూతగడ్డ సంపత్,సందనవేణి రాజేందర్,నెతేట్ల కుమార్,బొడ్డుపల్లి శ్రీనివాస్,కొలిపాక శ్రీనివాస్,తూముల శుభాష్,ఉప్పు రాజు, పొగల శ్రీకాంత్, ఎరుకల రమేష్,సత్యనారాయణ రెడ్డి,కొలిపాక చిరంజీవి, నాంసాని శ్రీనివాస్, శ్రీధర్ పటేల్,సమ్మి రెడ్డి,అర్కూరి సంతోష్, బొక్కల సంతోష్, గన్నమ్మనేని తిరుపతి రావు, నాదీమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.







## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం రాయపేట గ్రామానికి చెందిన ఉమ్మా రెడ్డి హర్షిత తన అరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎం ఆర్ ఎఫ్ లో భాగంగా మంజూరైన రూ 75 వేల చెక్కును గురువారం హర్షిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయ రమణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**- ఎంపీపీ నూనెటి సంపత్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను పూర్తి బాధ్యతతో నిర్వర్తించారని కొనియాడారు. ఈనెల 7 నుండి 15 వరకు వారం రోజులపాటు గ్రామంలోని పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి మురికి కాలువలు శుభ్రం చేసి, చేత్త చెదారాన్ని తొలగించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీత,పంచాయతీ కార్యదర్శి రాజకుమార్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖో-ఖో క్రీడలో నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ గ్రామంలో ఖేలో ఇండియా సెంటర్ ( ఖో-ఖో గేమ్) మంజూరు అయిందని, దీనిని తెలంగాణ క్రీడా ప్రాంగణం సుల్తానాబాద్ (మినీ స్టేడియం) గ్రౌండ్ లో గెల్లు మధుకర్ యాదవ్ అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారుని ఆధ్వర్యం లో శిక్షణా శిభిరం నిర్వహించబడుతుందని తెలిపారు. ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకునే ఆసక్తి కలిగిన బాల, బాలికలు తమ ఆధార్ జిరాక్స్ కాపీ తో గెల్లు మధుకర్ యాదవ్ సెల్ నెంబర్ 7995078488 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## గుండేటి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులుగా మా దాడి అనిల్ కుమార్ యాదవ్, రేణుకా చౌదరి శాసనసభ కోటా కింద ఎంపిక చేసిన సందర్భంగా వారు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయపాల్ రెడ్డి, మద్దెల గట్టు యాదవ్, గాజుల శివశంకర్, గుండేటి శ్రీకాంత్ ,తొట్ల ఉదయ్, గడ్డం రాజ్ కుమార్, తుమ్మల సదయ్య, రాహుల్, శ్రీను, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేతన్న యాప్ పై చేనేత కార్మికులకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

## - మార్టిగేజీ, సెక్యూరిటి లేకుండా ముద్ర రుణాలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



చేనేత కార్మికుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన టి నేతన్న యాప్ గురించిన సంపూర్ణ అవగాహన నెత కార్మికులకు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్ప్రతి తెలిపారు.గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో టి నేతన్న చేనేత, మరమగ్గల కార్మికులు, అనుబంధ కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అథిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేత, పవర్లూమ్ కార్మికుల కొరకు ప్రభుత్వా%శీ% అందిస్తున్న వివిధ పథకాల రాయితీ కొరకు ఈ యాప్‌ను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ఈ యాప్ గురించిన సంపూర్ణ సమాచారాన్ని అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని అన్నారు. చేనేత కార్మికుల ద్వారా తయారు చేయబడిన టవల్స్, కర్టన్స్ వంటి వాటిని తీసుకురావాలని వాటి ఆధారంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయా లల్లో వినియోగించాల్సిందిగా సూచినలు ఇవ్వను న్నట్లు , అదేవిధంగా వాటి మార్కెటింగ్ కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఒకే విధమైన ఉత్పత్తులను కాకుండా మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా చేనేత ఉత్పత్తులలో మార్పులు తీసుకు రావాలని ఆమె సూచించారు. మూలధన అవసరల కొరకు చేనేత ముద్ర లోన్స్ ద్వారా గరిష్టంగా 5 లక్షల రుణాన్ని 25 శాతం మార్జిన్ మని సబ్సిడీ, గరిష్టంగా 10వేల యంఒటి ఇవ్వడంతో పాటు ప్రగతి ఆధారంగా 6 నుండి 7 ఏడు శాతం వరకు వడ్డీని రాయితిని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇకపై ఏ బ్యాంకు కూడా ముద్ర లోన్స్ పై మార్టిగేజిని అడగవని ఎక్కడైనా ముద్ర లోన్స్ పై మార్టికేజీ, సెక్యూరిటి అడిగినట్లయితే మా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.టి నేతన్న యాప్ లో ఉన్న సాంకేతిక సమస్యలను వారంలోగా పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు.రీజనల్ డిప్యూటి డైరెక్టర్ వి. అశోక్ రావు, సహాయ సంచాలకులు ఎస్. ఎస్. చరణ్, డియంఒ టెస్కో వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పిఐసి కోర్కల్ చేనత సహాకార సంఘం, రాంచంద్రం పిఐసి ఉటూరు చేనేత సహాకార సంఘం, చేనేత సహాకార సంఘాల ప్రతి నిధులు పాల్గోన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే ఇవ్వాలి

## - అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజూరాబాద్**



దళితుల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం రెండో విడత నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గురువారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో జీరో అవర్ లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుందని, నియోజకవర్గంలోని 18 వేల మంది దళితులకు దాదాపుగా మొదటి విడత, రెండో విడత నిధులు మంజూరు చేసిందని అన్నారు. 2800 మంది లబ్ధిదారులకు మాత్రం ఐదు లక్షలు రూపాయల నిధులను మొదటి విడతగా విడుదల చేసిందని, రెండో విడత నిధులను వారి అకౌంట్ లోనే ఉన్నాయని, ప్రభుత్వం వాటిని లబ్ధిదారులు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దళితబంధు రెండో విడత రాదేమోనని నియోజకవర్గంలోని ఇద్దరు దళితులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో శనిగరం, గోపాల్ పూర్, మాదన్నపేట చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందడం లేదని, వెంటనే చివరి ఆయకట్టు వరకు నిరందించేలా అధికారులను ఆదేశించాలని అన్నారు. అలాగే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఐసీయూ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని, వెంటనే ప్రారంభోత్సవానికి అనుమతి ఇవ్వాలని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్ష అరవై వేలకు పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చామని, గత రెండు నెలలుగా ప్రభుత్వం వారి అకౌంట్లో జీతాలు కూడా వేస్తుందని, మా ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చింది అనడానికి సాక్ష్యం కూడా అదే అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు కూడా కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలలో భాగమేనని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన 2,32,308 ఉద్యోగాలు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా రెండు లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అన్నారు.

# మోతాదుకు మించి యూరియా వాడితే పంటలకు నష్టం

## - పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్

**సూర్య జూలపల్లి**



రైతులు సాగు చేస్తున్న పంటలకు మోతాదుకు మించి యూరియా వాడితే పంటలకు నష్టం వాటిల్లుతుందని పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్ తెలిపారు.గురువారం మండలంలో పర్యటించిన ఆయన పలు ఎరువుల, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంటలకు మోతాదుకు మించి యూరియా,రసాయన ఎరువులు వాడటం వలన భూసారం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గిపోయి నష్టం వాటిల్లుతుందని వివరించారు. రసాయనిక ఎరువులని అధికంగా వాడడం రైతుకు వృదా ఖర్చుతోపాటు నష్టం వస్తుందని సూచించారు. రైతులు పురుగు మందులు,ఎరువులు లైసెన్స్ కలిగిన దుకాణాల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి ప్రత్యూష పాల్గొన్నారు.



# మధుర జ్ఞాపకాలను మిగిల్చిన అల్ఫోర్స్ మెమోరీస్

## - 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని, చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక దేశారాజ్పల్లిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో ఆల్ఫోర్స్ హై స్కూల్ (సిబిఎస్ ఈ), అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ (స్టేట్ బోర్డ్) - కొత్తపల్లి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని , లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. 10వతరగతిలో అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు నిర్దేశించినటువంటి ఆశయాలను సరియైన క్రమంలో పయనించి వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఎంతో మంది మహానుబావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి, అవలంబించిన విధానాలను చాలా బాగా అమలుపర్చి ఉత్తమంగా ఉండాలని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు, ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు.

# కెజిబివి విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కెజిబివి విద్యాలయంలో 10 వ తరగతి చదువుచున్న విద్యార్థినిలకు జగిత్యాల పట్టణానికి చెందిన కోటగిరి రాజ్ కుమార్, శ్రావణి దంపతులు తమ కూతురు నైనిక పేరిట గురువారం పరీక్ష ప్యాడ్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ మధులత, కోటగిరి అశోక్ కుమార్, రాజ్ కుమార్, అపర్ణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అవిశ్వాసం..ఆగేనా,లేక వీగేనా

## - గోవా టూర్ లో పలువురు కౌన్సిలర్లు.

## - నేడు రాయికల్ మున్సిపల్ అవిశ్వాస సమావేశం

**సూర్య,రాయికల్**

రాయికల్ మున్సిపల్ లో చైర్మన్,వైస్ చైర్మన్ లపై సొంత పార్టీ నాయకులే అవిశ్వాసాన్ని ప్రవేశపెడుతూ జనవరి 30న కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కాగ కౌన్సిలర్లు తలో దారి అన్న చందంగా తిరగడంతో మున్సిపల్ అవిశ్వాసం రోజుకో మలుపు తిరుగుతోంది. నూతనంగా ఏర్పడిన రాయికల్ మున్సిపల్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక కౌన్సిల్ సీట్లు సాధించి చైర్మన్,వైస్ చైర్మన్ పదవులు దక్కించుకున్నాయి. టిఆర్ఎస్ నాయకులు మధ్య నెలకొన్న సమన్వయ లోపం,ఆధిపత్య పోరు చైర్మన్,వైస్ చైర్మన్ పట్ల అవిశ్వాసానికి దారితీసింది.రాయికల్ మున్సిపల్ లో 12 మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా,అధికార బిఆర్ఎస్ నుండి 10 మంది,కాంగ్రెస్,బిజెపి ల నుండి ఒక్కొక్కరు సభ్యులు ఉన్నారు. కాగా అధికార పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిల్ సభ్యులు జనవరి 30న చైర్మన్,వైస్ చైర్మన్ పై అవిశ్వాసం తీర్మానం పెట్టాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయగా,దీంతో జిల్లా కలెక్టర్ నేడు 16న అవిశ్వాస పై సమావేశం నిర్వహించనున్నట్లు కౌన్సిల్ సభ్యులకు నోటీసులు జారీ చేశారు. కాగా నేడు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం అవిశ్వాసం పై సమావేశం జరగనుంది.మొదట అవిశ్వాసానికి మద్దతు తెలుపుతూ ఎనిమిది మంది కౌన్సిలర్లు సంతకాలు చేసారు.కానీ దీనిలో నుండి కొందరు కౌన్సిలర్లు గత వారం రోజుల క్రితం గోవా టూర్ కి వెళ్లారు. మిగతా కౌన్సిల్ సభ్యులు స్థానికంగా ఉన్నారు.గత పది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ లో కౌన్సిలర్ల మధ్య నెలకొన్న అసంతృప్తిని చల్లార్చినట్లు సమాచారం. ప్రస్తుతానికి అధికార బీఆర్ఎస్ పార్టీ సభ్యులే గత చైర్మన్ వైస్ చైర్మన్ లకు మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం.దీంతో అవిశ్వాసం వీగిపోనుందా లేక కౌన్సిలర్లు లేకపోవడంతో ఆగిపోనుందా,లేక అసంతృప్తితో ఉన్న అధికార పార్టీ కౌన్సిలర్లు, ప్రతిపక్ష పార్టీ నాయకులకు మద్దతు తెలపనున్నారా అనే ఉత్కంఠత నెలకొంది.

# ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సాధారణం

## - విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలతోనే గుర్తింపు

**సూర్య జూలపల్లి**



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ తప్పదని, విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు చేసిన సేవలతోనే గుర్తింపు వస్తుందని జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. మండలంలో దాదాపు 4 సంవత్సరాలకు పైగా ఎంపీడీఓ విధులు నిర్వహించిన ఎంపీడీవో వేణుగోపాలరావు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలానికి బదిలీ కాగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కూసుకుంట్ల రమాదేవి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ఎంపీడీవో సేవలను కొనియాడారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పిటిసి సభ్యులు బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలు అందిస్తే చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు,తాజా మాజీ సర్పంచులు, తహసిల్దార్ బషీరోద్దీన్, నూతన ఎంపీడీవో పద్మజ,ఎంపీఓ, ఏపీవో,మండల పంచాయతీ కార్యదర్శులు,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ ఉద్యోగులు,మేట్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని పన్నూర్, కలవచర్ల, రత్నాపూర్, ముస్త్యాల గ్రామాల్లో నిరుద్యోగుల కోసం మినీ గ్రంథాలయాల(పౌర పఠన మందిరాల) ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఐటీ ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను శాలువాతో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు(లడ్డు) సన్మానించారు. గ్రామాలల్లో నిరుద్యోగ యువతీ ,యువకుల కోసం ,విద్యార్థినీ ,విద్యార్థుల కోసం , గ్రామ ప్రజల కోసం మినీ గ్రంథాలయాలు మొదలుకాబోతున్నాయని, వీటికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, కలెక్టర్ , అదనపు కలెక్టర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# వేధింపులను ఎదుర్కొనేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి

**- సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- గంభీరావుపేటలోని కేజీ టు పీజీ ఆవరణలో విద్యార్థినిలతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మహిళలు,విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీ రావుపేటలోని కేజీ టు పీజీ విద్యాసంస్థ ఆవరణలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థు లకు ఉమెన్ సేఫ్టీ,మహిళల రక్షణ చట్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లా డుతూ మహిళలు, విద్యార్థులు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగినా వెంటనే ఇంట్లో



తల్లిదండ్రులకు గానీ, ఉపాధ్యాయులకు గాని తెలియజేయాలన్నారు. ఎవరైనా తమ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ సిబ్బంది విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకిరీలపై నిఘా కొనసాగిస్తారన్నారు. షీ టీం ఆధ్వర్యంలో మహిళా రక్షణ చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో ఎవరైనా అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా, వెంటనే డయల్ 100 కు గాని, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు గాని పిర్యాదు చేయాలని కోరారు. విద్యార్థులు సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులు పంపే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ,అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టు కున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించ గలిగితే, సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ రామ్మోహన్ , షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, సిబ్బంది ప్రియాంక, రమదేవి,శ్రీధర్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి లో ప్రతి ఉద్యోగి బాగస్వామి కావాలి

**- ప్రత్యేక అధికారి ఎంపీడీవో జయశీల**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ లో శానిటేషన్ వారోత్సవాల సందర్భంగా గ్రామ సభా నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో జయశీల అధ్యక్షతన నిర్వహించగా ఎంపిటిసి సంబ బుచ్చమ్మ,మాజీ సర్పంచ్ గుంటి లత శ్రీ తో పాటు ఆశ, అంగన్ వాడి టీచర్ లు,ఏ ఎన్ ఎం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మల్టీ పర్పస్ వర్కర్లను శాలువాతో సన్మానించారు.నూతనంగా ఎంపీడీవో బాధ్యతలు తీసుకోవడంతో ఎంపీటీసీ సంబ బుచ్చమ్మ మాజీ సర్పంచ్ గుంటి లతా శ్రీ లు శాలువాలతో ఎంపీడీవోలు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులు గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ వారోత్సవాలలో శానిటేషన్ ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అలాగే విద్యుత్ లైట్ల సమస్య లేకుండా చూడాలని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి వైపు మో చూసేలా చూడాలని మహిళా సంఘ సి ఎ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజ సులోచన మాజీ సర్పంచ్ గుంటి లతా శ్రీ శంకర్ ఎంపిటిసి సంబ బుచ్చమ్మ లక్ష్మి రాజం, నాయకులు ఉన్నారు

## నేడే గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ కదారి రాములు, సిఐటి యు జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఐఎన్ టిసి నాయకులు గోనెల్లప్ప మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తు న్న విధానాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం రోజున చేపట్టిన గ్రామీణ పట్టణ బందును విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యవస్థలోని 44 చట్టాలను ఎత్తివేస్తూ కార్మిక సంస్థలను ప్రైవేటీకరణ చేసి, కార్మికుల పొట్టలు కొట్టే విధానం మానుకోవాలని కోరారు.44 చట్టాలను సవరణ చేయాలని,జిఎస్టి పేరుతో కార్మికుల మీద పెను బారం పడుతుందని, జీఎస్టీ ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. బ్యాంకు సంస్థల ను ప్రభుత్వంలో పొందు పరచాలని అన్నారు. ఎల్ఐసి,రైల్వే, సింగరేణి ఉద్యోగ సంఘాల ప్రైవేటీ కరణను మానుకోవాలని అన్నారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాల ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నేడు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉదయం సిరిసిల్ల కాలేజీ గ్రౌండ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ,ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ వేణు,సిఐటియు జిల్లా నాయకు లు ఎలిగేటి రాజశేఖర్, గాజుల విద్యాసాగర్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్న నీకు ప్రజలే బుద్ధి చెబుతారు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు గజ బీంకర్ రాజన్న మాట్లాడుతూ పాద యాత్ర పేరుతో ఓట్ల యాత్ర చేస్తున్న బండి సంజయ్ కు ఓటమి తప్పదని,రెట్టించిన ఉత్సాహంతో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకుంటుందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులను తిట్టడమే పని పెట్టుకున్న నీకు ప్రజలు బుద్ధి చెప్పుతారు మమ్ములను విమర్శించడం కాదు మీరు చేసిన ఏదైనా పని ఉంటే చెప్పి ఓట్లు అడుగు.జాతీయ నాయకుల చెప్పులు మోసే బండి సంజయ్ కేటిఆర్ పేరు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గా కోట్లాది రూపాయలు సంపాదించి అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది,కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు గా గెలిచి గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాలకు కాదు కదా మండల కేంద్రాలకు కూడా రాని నీవు మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయని పాద యాత్ర పేరిట ఓట్ల కోసం తంటాలు పడుతున్నావు,ఏ గ్రామానికి కూడా గత ఐదు సంవత్సరాల లో నిధులు ఇవ్వని మీకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదు.ఉపాధి హామీ నిధులను కూడా నీవు ఇచ్చిన నిధులు గా చెప్పుకోవడం సిగ్గు చేటు.కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిన మీకు పార్లమెంటు ఎన్నికలలో కూడా ఓటమి తప్పదని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మాట్ల మధు, వైస్ యంపిపి జంగిటి అంజయ్య, సారంపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్, యూత్ నాయకులు చిరంజీవి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్ కు యుఎస్పిసి సంపూర్ణ మద్దతు

**సూర్య సిరిసిల్ల టౌన్**



నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,రైతుల కు కనీస మద్దతు ధర,విద్యుత్ చట్ట సవరణను, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివే యాలని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు,గ్రామీణ భారత్ బంద్ కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా తరపున సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నామని అన్నారు.రాష్ట్ర యుఎస్ పిసి ఇచ్చిన పిలుపుమేరకు రైతులు, కార్మికుల సమస్యలతో పాటు ఆదాయపన్ను శ్లాబులను సవరించాలని,రాయితీ పరిమితిని పెంచాలని, సిపిఎస్,పిఎఫ్ ఆర్ డిఏ లను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని,ఎంఈపి- 2020 ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సార్వత్రిక సమ్మె,గ్రామీణ భారత్ బందుకు మద్దతుగా ఉపాధ్యాయులు సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సాయంత్రం నిరసన తెలియజేశారు.నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసనను తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూఎస్పిసి భాగస్వామ్య సంఘాల బాధ్యులు దోర్నాల భూపాల్ రెడ్డి,దొంతుల శ్రీహరి,దుమాల రమానాథ్ రెడ్డి,అవురం సుధాకర్ రెడ్డి,ఉత్తమ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## యువత మత్తుకు బానిసలు కావద్దు

**- ప్రత్యేక అధికారి పుష్పలత..**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కోరం గ్రామంలో గురువారం రోజు ప్రత్యేక అధికారి పుష్పలత ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శానిటేషన్ పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. యువత మత్తుకు బానిసలు కాకూడదని తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలిపారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను ప్రత్యేక అధికారి పుష్పలత శాలువాతో సన్మానించి వారికి బెల్లం పంపిణీ చేశారు. అనంతరం తాసిల్దార్ ను పంచాయతీ కార్యదర్శి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని శాఖల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల సి ఆర్ పి అధ్యక్షులుగా మల్లేశం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల సిఆర్ పి సంఘం నూతన అధ్యక్షులుగా ఎర్ర మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నర్సయ్య , ప్రధానకార్యదర్శి గా హేమావతి, ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ సిఆర్ పి ల సమస్యల పరిష్కారం కోసం మండల పక్షాన తన వంతు బాధ్యత నిర్వర్తిస్తానని తెలిపారు.నూతన కమిటీ కి మండల విద్యాధికారి బన్నాజీ , స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రేమలత , పావని , తిరుపతి , మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ లు అభినందించారు.

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజ,పాల్గొన్న ఎంపీ,జెడ్పిటిసి ప్రజాప్రతినిధులు

**సూర్య తంగళ్లపల్లి**



నిజాన్ని నిర్భయంగా రాయాలని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయులు ఉండాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, జెడ్పిటిసి, ప్రజాప్రతినిధులు అభిప్రాయ పడ్డారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పాత్రికేయుల ఆధ్వర్యంలో ఎంపీ,ప్రజాప్రతినిధులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి రూ.5లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ కు ఎంపి ప్రత్యేక నిధుల రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల విలేకరులు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ త్వరలోనే ప్రెస్ క్లబ్ భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి, ఎంపీటీసీ కోడి అంతయ్య, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ రాణి రుద్రమ, ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి..

**- జెడ్పి సీఈవో ఉమారాణి..**

**సూర్య బోయినపల్లి**



వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఉమారాణి అధికారులకు సూచించారు. బోయినపల్లి మండలం మాన్వాడ, తడగొండ, మల్కాపూర్ గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించారు. బిల్లులు చెల్లించే ముందు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనులు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. తాగునీరు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు ఎంపీడీవో జయశిల, జెడ్పి డిప్యూటీ సీఈఓ గీత, ఏపీవో సబిత, ఆర్ డబ్ల్యు ఎస్ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ ఆరిఫ్, కార్యదర్శులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్ గుడిని మింగితే కాంగ్రెస్ గుడి లో లింగాన్ని మింగే బాపతి

**సూర్య తంగళ్లపల్లి**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాహిత యాత్ర తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, అయోధ్య రామ మందిరాన్ని వ్యతిరేకించినోళ్లు, అయోధ్య అక్షింతలపై రాజకీయం చేసేటోళ్లను బహిష్కరించాలని, కట్టే కాలే వరకు కేసీఆర్ తెలంగాణను దోచుకుంటూనే ఉంటారని, కెసిఆర్ ఆలోచనలు కొంపలు ముంచే టివేఅని, కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు దొందే అని, అవగాహనతోనే ఒకరిపై ఒకరు తిట్టుకుంటున్నారని,కృష్ణా, కాళేశ్వరంపై విచారణ జరపాలి దోషులను జైలుకు పంపాలి, కేటీఆర్ బతికేందో నాకు తెలుసు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల కోట్లు సంపాదించిండు, తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇచ్చిందని, సిరిసిల్ల జిల్లాకు కేవలం ఏడు పథకాల కోసమే 1408 కోట్లకు పైగా నిధులు ఇచ్చింది, జిల్లాలో మొక్కల పెంపకం కోసం 266 కోట్ల కు పైగా నిధులు ఇచ్చిందని తెలిపారు. ఒక మొక్క కూడా కనిపిస్త లేదని విమర్శించారు. పైసలు ఇచ్చేది మోడీ, మీకోసం కొట్లాడేది బిజెపి కానీ కాంగ్రెస్ కు ఓటు వేయడం ఎంతవరకు న్యాయం, బి ఆర్ ఎస్ గుడిని మింగితే కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని మింగేసే బాపతు అని, మీరు ఎంపీగా గెలిపిస్తే 150 రోజులు 1650 కిలోమీటర్ల పాదయాత్ర చేశానని, మీకోసం నిరంతరం పోరాడిన అని, నాపై 100కు పైగా కేసులు పెట్టిన భయపడలేదని, కేటీఆర్కు కండకావరం తలకెక్కి



మాట్లాడుతున్నాడని, అయ్య పేరు చెప్పుకొని బతుకుతున్నాడని, నేను మా తాత తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదు. కార్యకర్తగా మొదలై ప్రజల కోసం కొట్లాడి ఎంపి అయ్యాను. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తే లేదని, రైతులకు రైతుబంధు ఇస్తలేదు, కాంగ్రెస్ పార్టీ బస్మాసుర హస్తమే అని, బిజెపికి ఓటు వేసి మోడీని మళ్లీ ప్రధాని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు అనంతరం మండల కేంద్రంలో బిజెపి మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. యాత్రలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాణి రుద్రమ, జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ, మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా అధికార ప్రతినిధి రెడ్డబోయిన గోపి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అంకిరెడ్డి పల్లె ఎంపీటీసీ రాజిరెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభం దిత అధికారులను ఆదేశిం చారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జూలపల్లి మండలం కుమ్మరికుంట వద్ద గల డీ- 83 కాల్వ ఎస్కేప్, ధర్మారం మండలంలోని మల్లాపూర్ వద్ద డీ 83 కాల్వ, హుస్సేన్ మియా వాగు రోడ్డు క్రాసింగ్ , చొప్పదండిలోని రేవెల్ల కాకతీయ కెనాల్ 116.2 కిలో మీటర్ వద్ద డీ 83 ఆఫ్ టేక్ సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. రైతులకు సాగునీటి విడుదల అంశంలో అందించిన సమాచారం ప్రకారం కట్టుదిట్టంగా ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నీటి వృధా కాకుండా సమర్థవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఎస్ఈ నీటి పారుదల శాఖ సత్యరాజ్ చంద్ర, ఈఈ నీటి పారుదల శాఖ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ నీటిపారుదల శాఖ పెద్దపల్లి శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడటంలో సీపీఆర్ ప్రథమ చికిత్స కీలకం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బందికి సీపీఆర్, ప్రథమ చికిత్స పై శిక్షణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రమాద సమయాలతో పాటు అత్యవసర సమయాలలో సిపిఆర్ ప్రథమ చికిత్స ప్రాణాలు కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని కె కన్వెన్షన్ హాల్ లో జిల్లా పోలీస్ సిబ్బందికి,బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బందికి సీపీఆర్,ప్రథమ చికిత్స తోపాటు బేసిక్ లైఫ్ సపోర్ట్ సిస్టంపై మంచిర్యాల మెడి లైఫ్ హాస్పిటల్, కరీంనగర్ రేనే హాస్పిటల్ వైద్యులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ చాలా సార్లు, తక్షణ సౌకర్యాలు లేక సహాయం లేకపోవడం వల్ల రోడ్డుపై అకస్మాత్తుగా గుండెపోటు కారణంగా ప్రజలు మరణిస్తున్నారు.ఇలాంటి సమయాల్లో,



బాగా శిక్షణ పొందిన, బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బంది, పోలీసు అధికారులు నిజంగా ఒక ప్రాణాన్ని రక్షించడంలో సహాయపడే ఉద్దేశంతో ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో ఉన్న సిబ్బందికి సి పి ఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,మరోసారి జిలాల్లో పని చేస్తున్న సిబ్బందికి, పెట్రో కార్,బ్లూ కోల్ట్ సిబ్బందికి మెడి లైఫ్, రేనే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రెండవ దశ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సి పి ఆర్ ,ప్రథమ చికిత్స, బేసిక్ లైఫ్ సపోర్ట్ గురించి తెలుసుకుంటే విధినిర్వహణలో భాగంగా సామాన్య ప్రజలకు మెడికల్ ఎమర్జెన్సీలు సంభవించినప్పుడు సాధ్యమైనంత వరకు వారి ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయిన్నారు. శిక్షణ కార్యక్రమంలో ప్రత్యేకంగా తయారుచేసిన బొమ్మపై లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌ను వైద్యులు ప్రాక్టికల్ గా చేసి చూపించారు. సిపిఆర్ ప్రథమ చికిత్స సమయంలో తీసుకో వలసిన జాగ్రత్తలను చేపట్టవలసిన మెలకువలను పోలీసు సిబ్బందికి వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అధనవు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, డాక్టర్లు కుమారస్వామి, దీక్షిత్, వంశీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటు తో 9 సంవత్సరాల బాలుని మృతి

**ధరూర్ లో విషాదం**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన బాలే హర్షిత్ (9) గురువారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందాడు. బాలుని తండ్రి గంగాధర్ జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో పని చేస్తుంటాడు. బాలుడు హర్షిత్ మౌంట్ కారామిల్ స్కూల్ లో 3 వ తరగతి చదువుతున్నాడు. గుండె పోటు తో బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు. బాలుని మరణ వార్త తో గ్రామంలో విశాధ చాయలు అలుముకున్నాయి. బాలుడి కుటుంబ సభ్యులు తిరుపతి దర్శనానికి వెళ్లి బుధవారం తిరిగి వచ్చారు. మార్గ మధ్యలో బాలునికి వాంతులు కావడంతో స్థానిక వైద్యుని ద్వారా చికిత్స అందించారు. ఇంటికి చేరుకున్న బాలుడు అస్వస్థతకు గురి కాగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలుడి గుండె బలహీనంగా కొట్టుకుంటుందని గుర్తించిన వైద్యులు చికిత్స అందించే లోపే మృతి చెందాడు.

# ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు

**- ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



2023 అసెంబ్లీ ఎన్నికల్లో 26- కరీంనగర్ నియోజకవర్గం సెగ్మెంట్‌లోని 39 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదయినందున ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ ఆదేశాల మేరకు అట్టి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఫిబ్రవరి 29 వరకు ప్రత్యేక స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేలా ,సూపర్ వైజర్లు, బిఎల్ఓ, గుర్తించబడిన రాజకీయ పార్టీల బిఎల్ఏలతో బూత్ స్థాయి సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని. యువ, క్రీయాశీల ఓటర్లతో వాక్ టూ పోలింగ్ బూత్ కార్యక్రమాలు, పోలింగ్ రోజున ఓటు హాక్కును వినియోగించుకునేల ఓటు ప్రాముఖ్యతను తెలియపరిచేలా ఎలక్టోరల్ లిట్రసి క్లబ్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, కళాశాలల్లోని యువ ఓటర్లను ఓటరుగా నమోదు చేసేలా వాట్సప్ మరియు ఇతర సాంకేతిక సోషల్ మీడియా ద్వారా సందేశాలను పంపించడం, పబ్లిక్, ప్రైవేటు సెక్టార్ లలో ఓటరు అవగాహన ఫోరమ్ లను ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహించుట, వలసలు, మరణాలు లేదా గైర్హజరైన ఓటర్లను గుర్తించేందుకు బిఎల్ఓ ల ద్వారా ఇంటింటికి వెళ్లి పటిష్టమైన ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# బిరుదు రాజమల్లన్న ఆశయాలను కొనసాగించాలి

**- కుటుంబ సభ్యులకు అండగా ఉంటా..**

**- సంతాప సభలో ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య - సుల్తానాబాద్**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కీ.శే. బిరుదు రాజమల్లు ఆశయాలు కొనసాగిద్దామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం రాజమల్లు సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రామారావు మాట్లాడుతూ అందరి ఆత్మీయ బంధువు, మనసున్న మారాజుగా, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి భువి నుండి దివికెగసిన బిరుదు రాజమల్లన్నను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడిగా, 1980 లో సుల్తానాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం



ప్రారంభించి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన బలహీన వర్గాల రైతు బిడ్డ, మహోన్నత నేత బిరుదు రాజమల్లు అని, తను ఎమ్మెల్యే గా గెలిపించేందుకు ఎంతగానో సహాయ సహకారాలు అందించి, 55 వేల పైచిలుకు మెజార్టీతో పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గానికి బిరుదు రాజమల్లు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాజమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విడుదలరాములు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా బిరుదు రాజమల్లు పేరున "తెలంగాణ జ్యోతి" మాస పత్రిక ముద్రించిన ప్రత్యేక సంచిక కు ఎమ్మెల్యే విజయ రమణారావు అవిష్కరించారు. అలాగే టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్, మాజీ జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యేలు సోమారపు సత్యనారాయణ, కొరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ డైరెక్టర్, కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీ కృష్ణ, మాజీ టీఎస్ టిఎస్ చైర్మన్ చిరుమల్ల రాకేష్



కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, జడ్పీటిసి మీనుపాల స్వరూప ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, గోపగాని సారయ్య గౌడ్, కల్లేపల్లి జానీ, కుమార్ కిషోర్, కందుకూరి ప్రకాష్ రావు, వేగొలం అబ్బయ్య గౌడ్, మస్రత్, లతో పాటు పలువురు గ్రామ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసి లు, వేలాది మంది బిరుదు అభిమానులు పాల్గొనీ రాజమల్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిరుదు రాజమల్లు సతీమణి సుశీల, కుటుంబ సభ్యులు మున్సిపల్ ఇంచార్జి చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, బిరుదు శ్రీనివాస్- శ్రీనిధి, బిరుదు అనిల్- దీప్తి, బిరుదు సంతోష్, రాయుల్ల స్వరూప, ఎసిపి సాయిబాబా, శెరి రత్న కుమారి, ఎసిపి గిరి ప్రసాద్ లను కలుసుకొని సానుభూతి తెలిపారు.

# లక్పతి దీదీపై శిక్షణ కార్యక్రమం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్ మేడిపల్లి మండలాల సెర్ప్ సిబ్బందికి,వి.ఓ.ఏ లకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు.ఇట్టి శిక్షణ లో మహిళ సంఘాల సభ్యులకు అందిస్తున్న వివిధ రకాల రుణాలకు సంబంధించి అట్టి రుణాల ద్వారా వారికి జీవనోపాధులను కల్పించాలని, వారికి ఆదయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి నిర్వహణ ఖర్చులు పోను స్థిర ఆదాయం ద్వారా ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు వచ్చే విదంగా ప్రణాళికలు ఎలా రూపొందించాలి అనే అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రతి సి.సి. వారి క్లస్టర్ పరిదిలో గ్రామ ఐక్య సంఘాల అసిస్టెంట్ ల ద్వారా, గ్రామసమాఖ్య ల సహకరం తో ఇట్టి ప్రణాళికలను రూపొందించాలని శిక్షకులు డీపీఎం మల్లేశం, ఎపియం పి.నరహరి తెలిపారు. స్త్రినిధి జోనల్ మేనేజర్ అనంత



కిశోర్ మాట్లాడుతూ స్త్రీనిధి ద్వారా అవసరమైన యూనిట్లకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం జరుగుతుందని,అలాగే అర్హత గల సంఘాలకు 10.00 లక్షల వరకు ఋణాలు ఇవ్వడం జరుగుతుందని,అలాగే తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా వాయిదాలు కూడా వచ్చేలా చూడాలని,బకాయి లకు సంబంధించి స్టేట్ నుండి కూడా రిజిస్టార్ హెూదాలో ఉన్న ఒక ఉన్నతాధికారి ద్వారా పర్యవేక్షణ చేయడం, అవసరం ఉన్న చోట ఆర్.ఆర్.యాక్ట్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డి.పి.యం.విజయ భారతి మాట్లాడుతూ మహిళ సంఘాల ద్వారా మంచి మంచి ఉత్పత్తులకు సంబంధించిన ఆన్లైన్ సంస్థలు అయిన ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ ల ద్వారా కూడా సెర్ప్ సంస్థ ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని మహిళ సంఘాల యూనిట్ సభ్యులు ఉపయోగించుకొని లక్షాధికారులు కావాలని అన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జెండర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఇట్టి శిక్షణ కార్యక్రమంలో డీపీఎం వనజ,శ్రీనిధి రీజినల్ మేనేజర్ ఆనంద రావు,జగిత్యాల, మెడిపల్లి మండలాల ఏపియం లు వి.గంగాధర్, జి.అశోక్,సి.సి.లు బి.రత్నాకర్, బి.రవీందర్, బి.శ్రీనివాస్, పి.గంగారాం, వి.రాజు, బి.మరియా,కె.రాజేశ్వరి,జి.శ్రీనివాస్,ఎస్.ఎన్. అసిస్టెంట్ మెనేజర్ రాణి, యం. ఎస్.ఏ.పద్మ,రెండు మండలాల వి.ఓ.ఏ.లు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఎంపీడీవో గా ఏ స్వాతి బాధ్యతలు స్వీకరణ

**సూర్య మల్యాల**



మల్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాఏ స్వాత బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో స్వాతి కి పంచాయతీ కార్యదర్శులు సిబ్బందిశు భాకాంక్షలు తెలిపారు గన్నేరువరం మండలంలో పనిచేస్తూ స్వాతిమల్యాల కు బదిలీపై వచ్చారు ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో వి వెంకటేశం సారంగాపూర్ కు బదిలీ పై వెళ్లారు

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకెరవిశంకర్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట తక్కలపల్లి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులను గురువారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఆయన వెంటమల్యాల మాజీసర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ ముత్యంపేట మాజీసర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్ కొండగట్టు ఆలయడైరెక్టర్ కొంక నర్సయ్య మార్కెట్ కమిటీడైరెక్టర్ పులి సుధాకర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు పాలకుర్తి లక్ష్మణ్ ముప్పారపు రవీందర్ ముప్పారపు రమేష్ దొనకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజలు నిర్వహించిన జడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి జెడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 2023?2024 నిధుల ద్వార అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.మండేపల్లి లో సీసీ రోడ్డుల నిర్మాణానికి, రాళ్లపేటలో అంగన్వాడి భవన నిర్మాణానికి,ఇందిరమ్మ కాలనీ గ్రామం అంగన్వాడి భవన నిర్మాణానికి, సారంపల్లి లో సిసి రోడ్డు నిర్మాణానికి, పద్మ నగర్ లో అంగన్వాడీ భవనం మిగులు పనుల కు, తాడూరులో గౌడ సంఘం భవన నిర్మాణానికి, సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. అలాగే ఓబులాపూర్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయం వద్ద త్రాగు నీటి కోసం బోర్ డ్రిల్లింగ్ పనులకు భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, వైద్య శివప్రసాద్, మునిగల రాజు, కాంగ్రెస్ కమిటీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గావ్ చలో బస్తీ చలో

**సూర్య తంగళ్లపల్లి**



గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల అసెంబ్లీ నుండి గత అసెంబ్లీ ఎలక్షన్లో బిజెపి పార్టీ నుండిపోటీ చేసిన అభ్యర్థి రాని రుద్రమదేవి, అంకిరెడ్డిపల్లి గ్రామంలో బస చేసి ఉదయం గ్రామంలోని కార్యకర్తలతో అల్పాహారం చేశారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో దర్శనం చేసుకుని గ్రామంలోని బస్తీలను సందర్శించి అక్కడున్నటువంటి గ్రామ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిజెపి ప్రచార కార్యక్రమంలో భాగంగా గోడపై కమలం బొమ్మ గీసి దేశానికి మోడీ కరీంనగర్ కి బండి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డిపల్లి గ్రామ ఎంపీటీసీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జిల్లా రాగుల రాజిరెడ్డి మరియు గ్రామంలోని బిజెపి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు భాగస్వాములు అయ్యారు

## వీణవంక నూతన ఎంపీడీవో గా మెరుగు శ్రీధర్

**సూర్య, వీణవంక**



ఇటీవల బదిలీలో భాగంగా సిద్దిపేట నుండి బదిలీ అయి గురువారం వీణవంక ఎంపీడీవో గా మెరుగు శ్రీధర్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం వీణవంక స్పెషల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. వీణవంక గ్రామ ఇంచార్జీ గా ఎంపీడీవో శ్రీధర్ గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం వీణవంక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట మండల నాయకులు, మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, ఉప సర్పంచ్ భాను చందర్, పంచాయతీ కార్యదర్శి, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థల్లో గురు వారం 10వ తరగతి విద్యా ం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపకరిస్తుందని, విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి, వారిలో సృజనాత్మక వెలికి తీయడానికై టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యార్థులు కూడా హుషారుగా పరీక్షను రాయడం జరిగింది. సిలబస్ నుండి 100 మార్కులను ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని, విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రంలో ఇస్తున్నామని అన్నారు. ఎస్ఎఫ్ఐ అంటే కేవలం పోరాటాలే కాకుండా పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పొడిశెట్టి అభిలాష్, నాయకులు గజ్జల సందీప్, సాయి, నిఖల్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ నజీర (22) అనే వివాహిత మహిళ గత కొంత కాలంగా మానసిక స్థితి బాగా లేకపోవడంతో బుధవారం పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతురాలి కి భర్త, అత్త మామలు, తల్లి కలరు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీ కృష్ణ గురువారం తెలిపారు.

## రామగిరి నూతన ఎస్ఐ గా కాట్రేపు సందీప్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా కాట్రేపు సందీప్ ను నియమిస్తూ మల్టీ జోన్–2 ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. సందీప్ కుమార్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ లో పని చేస్తున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎస్సై కటికె రవిప్రసాద్ ను విఆర్–రామగుండం కి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గామ సభల్లో ఎంపీడీవో, డిప్యూటీ తహాశీల్దార్ లకు సన్మానం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల ముగింపు కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు అయిన జమ్మికుంట ఎంపీడీవో కొప్పెల భీమేష్, జమ్మికుంట డిప్యూటీ తహసిల్దార్ నీలం శ్రీనివాస్ లను మడిపల్లి బిజిగిరి షరీఫ్ గ్రామాల తాజా, మాజీ సర్పంచులు మూగల పరుశరాములు, రాచపల్లి సదయ్యలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, పరిశుభ్రంగా ఉండాలన్న ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీముఖ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాచపల్లి రమేష్, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, సిఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం సమర్పించిన పలు సంఘాల నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక నిధులనుండి నిధులను మంజూరు చేయాలని పలువురు కోరారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా యాత్రలో భాగంగా మండల కేంద్రానికి వచ్చిన ఎంపీ బండి సంజయ్ కి పద్మనగర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు మెర శ్రీకాంత్, ఆదర్శ క్లబ్ అధ్యక్షులు మొర కిరణ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తంగళ్ళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామంలో ఉన్న పద్మశాలి సేవా సంఘం భవన నిర్మాణానికి ఎంపీ ప్రత్యేక నిధులు రూ.10 లక్షలు మంజూరు చేయాలని, అలాగే పద్మనగర్ లోని ఆదర్శ క్లబ్ నూతన భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట శ్రీహరి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## స్టేట్ లో 137 వ ర్యాంక్ తో ఉద్యోగం సాధించిన బోనగిరి గౌతమి

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన బోనగిరి గౌతమి ప్రభుత్వ గురుకుల ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగం సాధించింది. ఫలితాల్లో స్టేట్ లో 137 వ ర్యాంక్ తో గౌతమి ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు తదితరులు అభినందించి ఉద్యోగ రంగంలో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల విరాళం.

**సూర్య పెద్దపల్లి**



హైదరాబాద్ ఇంట్రాడ్ సోచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గాయత్రి విద్యానికేతన్ లో అంధులైన కళాకారులచే నిర్వహించిన సంగీత విభావరి నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రూ. 51550 సేకరించారు. ఈ సందర్భంగా సోచ్ ఫౌండేషన్ ప్రతినిదికి గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ విద్యార్థులు సేకరించిన రూ. 51550 అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అనాథలు, అంధులు, మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఇంట్రాడ్ సోచ్ సంస్థ ప్రతినిధులను గాయత్రీ విద్యాసంస్థల అధినేత అల్లెంకి రజనీ శ్రీనివాస్ అభినందించారు. మానవ సేవయే మాధవ సేవ అనే విషయాన్ని గ్రహించిన విద్యార్థినీ విద్యార్థులు సంస్థకి ఆర్థికంగా సహాయం చేయాలనే ఆలోచనతో తమ బంధువులు, స్నేహితులు, ఇతరుల సహకారంతో ఇంత పెద్ద మొత్తం సేకరించడం అభినందనీయం అని విద్యార్థులను కొనియాడారు. అనంతరం సంస్థ ప్రతినిధులు పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరు మార్చుకోవాలి

## - కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఇష్టం వచ్చిన రీతిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడడం సరికాదని, హుందాగా నడుచుకోవాలని, ఆయన తీరు మార్చు కోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. గురు వారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ తెలంగాణ ఉద్యమంలో ముందున్న ఉన్న ప్రభాకర్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడమేమిటని, ఆయన స్థాయి గుర్తించి మాట్లాడాలని అన్నారు. హుజురాబాద్



నియోజకవర్గంనకు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఏమీ ప్రయోజనం జరగలేదని, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ప్రయోజనం ఏమి జరగదని అన్నారు. కుటుంబ సభ్యుల సెంటి మెంట్ తో ఎన్నికల్లో గెలిచిన కౌశిక్ రెడ్డి సభా సాంప్రదాయాలను నేర్చుకోవాలని సూచిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే పాటుపడు తుందని అన్నారు. సభ్యత లేకుండా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, కల్లూరి కిరణ్, పుష్పలత, కొలిపాక శంకర్, ఎండి. అప్సర్, స్వామి రెడ్డి, కిరణ్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, సొల్లు సునీత, కుడికాల శ్రీనివాస్, నర్సింగ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు శిక్షణ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి, మొక్కజొన్న పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల పై హుజురాబాద్ మండలం కాట్రపల్లిలో గురువారం మండల వ్యవసాయ అధికారి చందుపట్ల సునీల్ కుమార్ రెడ్డి రైతులకు వరిలో సమగ్ర ఎరువుల వాడకం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులు 20:20:0:13 లాంటి ఎరువులను వాడకూడదని, దీనిలో 13 శాతం గంధకం వలన పంటపై సల్ఫైడ్ ఇంజురీ ప్రభావంతో దెబ్బతినడం జరుగుతుందని అన్నారు. రైతులు అధిక ధర ఉందని, పొటాష్ నీ వాడడం తగ్గించారని, నాటు వేసిన 30 రోజులు లోపు పొటాష్ వేయాలని కోరారు. ముందస్తు నాట్లు వేసిన వారిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణకు ఒకసారి కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు. యాసంగిలో వరి సాగు చేయు రైతులు వానాకాలం వరి పంటను నెలకు దగ్గరగా కోసి యాసంగిలో తప్పకుండా విత్తన శుద్ధి చేయాలని అన్నారు. యాసంగిలో నాటువేసే ముందు నారు, ఆకు కోనలు కత్తిరించి నాటాలని అన్నారు. అనంతరం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో నమోదు కాబడిన లబ్ధిదారులు ఈ - కెవైసి చేయించు కొనివారు వెంటనే మీసేవ లో గాని, వ్యవసాయ కార్యాలయంలో గాని నేరుగా కలిసి చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పొద్దుటూరి సతీష్ రెడ్డి, ఎంపీటీసీ రావుల అనిత, రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం

### - వెంటనే రికవరీ చేయాలి ఎంపీటీసీ ఎండి బషీర్

**సూర్య, ఎండపల్లి**

ఎండపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేసిన , ఎంపీటీసీ ఎండి బషీర్, మాట్లాడుతూ గ్రామంలో వివిధ పనుల నిమిత్తం , ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు అలాగే పంచాయతీ గ్రామ నిధులు ప్రభుత్వ నిధులు సుమారుగా కోటి 50 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, అన్నారు ఈ దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ చేసి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని అలాగే అక్రమంగా నిధుల వినియోగానికి పాల్పడ్డ మాజీ సర్పంచ్ పై నిధుల దుర్వినియోగం చేసిన నిధుల వెనుక ఎంతటి వారైనా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని ఈ నిధులను రికవరీ చేసి మా గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు. ఈ విషయంపై ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ని శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డి ని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ,రికవరీ చేసిన నిధులను,మా గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని అని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది చాలా బాగా పనిచేశారని, సిబ్బందికి సన్మానించి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్, దేవీ రవీందర్, తోడేటి బాల్ లింగు, సత్యనారాయణ, బూరగడ్డ శ్రీనివాస్, రవీందర్, కుసుమ రాజు, నస్పూరీ మల్లేశం, మంథని రాజయ్య, రమణారెడ్డి, ప్రశాంత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం ఏర్పాటు

**సూర్య -కోరుట్ల**



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320%+% వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల మరియూ కోటి నవ దుర్గ వారి అధ్వర్యంలో ఉచిత అల్పాహారం కోరుట్ల లోని సివిల్ హాస్పిటల్ ఆవరణలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా క్లబ్ తరపున ప్రతీ రోజు సుమారు 150 మంది కి హాస్పిటల్ ఆవరణలో ఉచిత అల్పాహారం అందివ్వడం జరుగుతోంది. ఈ సంధర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ మాట్లడుతూ రోజూ ఉచిత అల్పాహారం అందివ్వడం వల్ల రోజూ ఆసుపత్రికి వచ్చే వారు, అందులో అడ్మిట్ అయినవారు, వారి వెంట ఉండే వారు అందరికి ఉపయోగం కలుగుతుందని అందరూ కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా హంగర్ రిలీఫ్ కోర్ టీమ్ మెంబర్ లయన్ ఉషా కిరణ్ ఎలిమిళ్ల మాట్లడుతూ ప్రస్తుతం రోజూ ఉదయం అల్పాహారం అందిస్తూ భవిష్యత్తు లో మధ్యాహ్నం భోజనం కూడా అందించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ రోజు జరిగిన అల్పాహార వితరణ కు లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ - కవిత దంపతులు వారి పెళ్ళిరోజు పురస్కరించుకొని ఆర్థిక సహాకారం అందివ్వడం జరిగింది. ప్రతి రోజూ కూడా ఎవరైనా దాతలు వారి వారి పుట్టినరోజు కానీ, పెళ్ళి రోజు కానీ ఏదైనా ఇతరత్రా సందర్భాన్ని పురస్కరించుకొని ఇట్టి కార్యక్రమంలో తమ వంతు ఆర్థిక సహాకారం అందించి ఇట్టి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్, కుందారపు మహేందర్ కోరారు. ఈ నాటి ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపెరెండెంట్ డాక్టర్ వేముల సునీత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఉచిత అల్పాహార కార్యక్రమం కూడా దూరం నుండి ఆసుపత్రికి వచ్చే వారికి ఇక్కడ అడ్మిట్ అయినవారికి చాలా ఉపయోగ కరంగా ఉంటుందని , భవిష్యత్ లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని సభ్యులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ సీనియర్ నాయకులు గుంటుక చంద్ర ప్రకాష్, అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, ఎలిమిల్ల ఉషా కిరణ్, పోతని ప్రవీణ్ కుమార్,జోన్ ఛైర్మెన్ అల్లాడి శోభ, మహిళా క్లబ్ సెక్రెటరీ కుందారపు ప్రేమలత, కటుకం శంకర్, ఎలిమిళ్ల రామ్ నారాయణ, కనపర్తి శ్రీనివాస్, జక్కని ధనుంజయ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య, హుజురాబాద్**



మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే స్థాయి పాడి కౌశిక్ రెడ్డి కి లేదని అన్నారు. భార్య, కూతురుతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే అర్హత లేదని అన్నారు. చిల్లర మాటలు, చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని, వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆయన క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చల్లూరి రాహుల్, మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నానాజీ, కార్యదర్శి శంకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, కార్యదర్శి సాయి, విష్ణువర్ధన్, రత్నాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు లావణ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి. అఫ్సర్, కొలిపాక శంకర్, రమేష్, కిరణ్ రెడ్డి, ఐలయ్య, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, శ్రీనివాస్, రాఘవేంద్ర, తిరుపతి, నాగరాజు, ఎండి. చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంభానికి ఆర్థిక సహాయం

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండల కేంద్రానికి చెందిన యువకుడు దయ్య సురేష్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారి కుటుంభానికి గురువారం రోజు మన్నేగూడం గ్రామానికి చెందిన డీ ఎస్ ఎస్ సభ్యులు పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారి తరపున 5000/బిరూపాయల ఆర్థిక సహాయం అందించి,వారి కుటుంభానికి అండగా ఉంటామని మాట ఇచ్చి వారు మాట్లాడుతూ ఎవరైనా ఆర్థిక సహాయం చేసే దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంభానికి ఆదుకోవాలని కోరారు.

## కొడిమ్యాల తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన బడే రాజమణి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల తహసీల్దార్ గా బడే రాజమణి భాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ రవికాంత్ పై పలు ఆరోపణలు రావడంతో వారిని జిల్లా అధికారులు ఎండపల్లి మండలానికి బదిలీ చేశారు. దీంతో కొడిమ్యాల తహసీల్దార్ గా బడే రాజమణి నీ జిల్లా అధికారులు నియమించారు. వీరు గతంలో పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో, పలు మండలాల్లో తహసీల్దార్ గా విధులు నిర్వహి%శీ%చారు. వీరు విధులు నిర్వహించిన ప్రాంతాలలో విధి నిర్వహణలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. జిల్లా అధికారుల నుండి పలు అవార్డులు అందుకున్నారు. ఈ సంధర్భంగా నూతన%శీ%గా తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన రాజమణి సూర్య పత్రిక తో ప్రత్యేకంగ మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలనీ కార్యాలయ సిబ్బంది కి అదేశాలు ఇచ్చామని తెలిపారు. అందరి సహకారం తోటి తమ పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తాం అని చెప్పారు. ఈ సంధర్భంగా నూతన%శీ%గా తహసీల్దార్ గా భాద్యతలు చేపట్టిన రాజమణి నీ కార్యాలయ సిబ్బంది శాలువా తో సన్మానించి పూల మొక్క ను అందించి స్వాగతం పలికారు.



ఉదయ్ కిరణ్



స్వామి



చంద్రశేఖర్

## 14 మంది ఎస్ఐల బదిలీ

**సూర్య-గోదావరిఖని:**

మల్టీ జోన్-1 పరిధిలో పనిచేస్తున్న 14 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ గురువారం ఐజిపి సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న టి.ఉదయ్ కిరణ్ ను ఎన్టీపిసి పోలీస్ స్టేషన్ కు, ఇక్కడ ఉన్న బి.జీవన్ ను రామగుండం కమిషనరేట్ వీఆర్ కు, రామగుండం ఎస్సైగా ఉన్న బి.వెంకటస్వామి అంతర్గాంకు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైగా ఉన్న ఆర్.స్వామిని బసంత్ నగర్ కు, ఇక్కడ ఉన్న ఎస్.వెంకటేష్ వీఆర్ కు బదిలీ అయ్యారు. అదేవిధంగా మందమర్రి ఎస్సైగా ఉన్న పి.చంద్రకుమార్ ను లక్షేట్ పేటకు, ఇక్కడ ఉన్న ఎస్.లక్ష్మన్ ను వీఆర్ కు, మందమర్రి ఎస్సై-2 గా ఉన్న ఎస్.రాజశేఖర్ ను అదే మందమర్రి పోలీస్ స్టేషన్ కు ఎస్.హెచ్.ఓ గా, వీఆర్ లో ఉన్న జి.రాజవర్ధన్ ను మంచిర్యాల టౌన్ 4వ ఎస్సైగా, వీఆర్ లో ఉన్న ఏ.వెంకటకృష్ణ ను మంథని కి, ఇక్కడ ఉన్న సిహెచ్.కిరణ్ కుమార్ ను రామగుండం కమిషనరేట్ వీఆర్ కు ఐజి బదిలీ చేశారు. గోదావరిఖని టూ టౌన్ ఎస్సై-2 గా ఉన్న ఎం.చంద్రశేఖర్ ను కమాన్ పూర్ ఎస్సైగా, అసిఫాబాద్ ఎస్ బి లో ఉన్న కె.సందీప్ కుమార్ ను రామగిరి పోలీస్ స్టేషన్ కు, జయశంకర్ భూపాలపల్లి లో వీఆర్ లో ఉన్న పివీఎస్.భవాని సేన్ ను అదే జిల్లాలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.

## కిక్ బాక్సింగ్ లో యువకుడి ప్రతిభ

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలానికి చెందిన యువకుడు కిక్ బాక్సింగ్ లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి కోచ్ గా సర్టిఫికెట్ సాధించినట్లు కిక్ బాక్సింగ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ కస్తూరి ప్రవీణ్ తెలిపారు. ఈనెల 7 నుండి 11 వరకు న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన 3 వ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో ధర్మపురి మండలంలోని తుమ్మెనాలకు చెందిన మామిడిపెల్లి గణేష్ తెలంగాణ రాష్ట్ర జట్టుకు కోచ్ గా వ్యవహరించి, జాతీయ స్థాయి కోచ్ గా శిక్షణ పూర్తిచేసుకొని, సర్టిఫికేట్ సాధించినట్లు కస్తూరి ప్రవీణ్ తెలిపారు. గణేష్ ను వాకో ఇండియా ప్రెసిడెంట్ సంతోష్ అగర్వాల్, ఇండియా చీఫ్ కోచ్ సురేష్ బాబు, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు అభినందించారు.

# సమ్మె నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలి

## -విధులకు హాజరయ్యే ఉద్యోగులకు ఆటంకం కలగకుండా చూడాలి

## -జీఎంలు కొప్పుల వెంకటేశ్వర్లు, నలజాల రాధాకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా సింగరేణి సంస్థ లో ఈ నెల 16 వ తేదీన కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఒక్క రోజు దేశవ్యాప్త టోకెన్ సమ్మె నేపథ్యంలో సెంటినరీ కాలనీ లోని జిఎం కార్యాలయంలో వివిధ గనులు విభాగాల అధిపతులు, అధికారులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ-3 ఏరియా ఇంఛార్జి జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా సెక్యూరిటీ విభాగం మరియు పోలీస్ సిబ్బంది వారి సహకారంతో విధులకు హాజరు అయ్యే ఉద్యోగులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదే విధంగా సంబంధిత గని, విభాగాలకు సంబంధించిన సూపర్వైజర్లు మరియు వివిధ కార్మిక సంఘ నాయకులతో



మాట్లాడి ఉద్యోగులకు సమ్మె వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించి ఉద్యోగులు విధులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుందని, అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల లాభాలను ఆర్జించామని మరియు ఆ లాభాల నుంచి లాభాల బోనస్, పి.ఎల్.ఆర్. బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన 47 రోజులలో నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్ర శేఖర్,సివిల్ డీజీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మి నారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్, ఎం. నాగరాజు లతో పాటు వివిధ గనుల అధికారులు, సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

**సూర్య,రాయికల్**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాయికల్ పట్టణానికి చెందిన గట్టుపెల్లి రాంబాబు చికిత్స కోసం 1996-97 పదవ తరగతి స్నేహితులు రూ.1లక్ష 500 ఆర్థిక సాయాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందించారు.తోటి మిత్రుడు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆర్థిక సాయం అందించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులకు రాంబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మచ్చ శేఖర్, రాచర్ల ఆంజనేయులు,సిలివేరి సురేష్, భూమి మహేష్,సాంబారు శ్రీనివాస్,బెజ్జంకి హరికృష్ణ, కడార్ల శ్రీనివాస్,మండ రమేష్,వాసం శివకుమార్,పురెల్లి శ్రీనివాస్,రాజేశం,బసవరాజు,శ్రీపతి సత్తయ్య,మారంపల్లి రమేష్,బండి రామకృష్ణ, మ్యాకల నరేష్,మచ్చ కృష్ణ,పడాల రమేష్,పిన్నం శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమీషనర్ ను సన్మానించిన టిఎన్జిఓఎస్

**సూర్య, కోరుట్ల టౌన్**

జగిత్యాల జిల్లా టిఎన్జిఓఎస్ ఆధ్వర్యంలో జిల్లా టీఎన్జీఓ మున్సిపల్ యూనియన్ ప్రెసిడెంట్ బట్టు తిరుపతి పదోన్నతి పొంది కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. కాగా తిరుపతిని గురువారంమున్సిపల్ టిఎన్జిఓఎస్ నాయకులూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షయ్ కుమార్, శ్రీధర్, ఇమ్రాన్, రాజశేఖర్, ప్రసాద్, వెంకటేష్,సంధ్యారాణి,మధులత,రత్నాకర్ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నేరాల దర్యాప్తులో నిఘా కెమెరాలు కీలకము..

**సూర్య బోయినపల్లి..**



నేరాలు జరిగిన సందర్భంలో దర్యాప్తులో నిఘా కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వేముల రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు. అనంతపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గురువారం ప్రారంభించారు. గ్రామాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. హెూటల్స్, వ్యాపార సముదాయాలు, బ్యాంకుల ముందు నిఘా కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్ఐ శ్రీకాంత్ ,మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి తదితరులున్నారు.

## రాయికల్ ఎంపీడీవో గా చిరంజీవి పదవి బాధ్యతలు స్వీకరన

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.చిరంజీవి పదవి బాధ్యతలు స్వీకరించారు. బి.చిరంజీవి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ నుండి నుండి రాయికల్ మండలానికి బదిలీ పై వచ్చారు. కాగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో జడ్పిటిసి అశ్విని జాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు మండల పరిషత్ సిబ్బంది,గ్రామ కార్యదర్శులు,కారో బార్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ.ఈ ప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం పై కౌశిక్ రెడ్డి మాటలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, జమ్మికుంట రూరల్**

మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత మాటలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. గురువారం జమ్మికుంట మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మొన్న జరిగిన అస్సెంబ్లీ ఎన్నికల్లో పాడి కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి ఎలక్షన్ ప్రచారంలో కమలాపూర్ లో జరిగిన సభలో మీరు నన్ను జైత్రయాత్రతో రమ్మంటారా లేదంటే నేను నా భార్య నా బిడ్డ శవయాత్ర కు వస్తారా అనే విషయాన్ని శాసనసభలో ప్రస్తావించినందుకు, తెలంగాణ భవన్ లో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ లో అవాకులు, చెవాకులు మాట్లాడడం జరిగిందనీ, వారి మాటలను జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుంచి నేటి వరకు కూడా ఒకే పార్టీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న నికార్సైన కాంగ్రెస్ వాది అని, మీరు నాలుగు పార్టీలు మారిన వ్యక్తులు అని బ్లాక్ అధ్యక్షులు మోలుగురి సదయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన నాయకుల పైన కార్యకర్తల పైన అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ మాట్లాడితే విడిచి పెట్టేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, జమ్మికుంట మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాచపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు పొనగంటి రవీందర్, బుర్ర కుమార్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి రాము, పొనగంటి సారంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుగుల మల్లయ్య, పోతుల విజయ్, మడిపల్లి అశోక్, సోమల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన ఎంపిడివో శైలజ రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల ఎంపీడీవోగా బి. శైలజ రాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివో శైలజ రాణి ని రామగిరి ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఆఫీస్ కార్యాలయం సిబ్బంది కలిసి శాలువాతో సన్మానించి స్వీట్స్ తినిపించారు.

## రైతు వేదికల వద్ద పీఎం కిసాన్ స్పెషల్ డ్రైవ్

**సూర్య బోయినపల్లి**

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మన్ నిధి యోజన పథకం లో లబ్ధిదారులు అందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి, అలాగే బ్యాంక్ అకౌంట్ ని ఆధార్ మ్యాపింగ్ చేపించుకోవలి. బోయినపల్లి మండలం లో ఆధార్ కార్డు మ్యాపింగ్ చేపించుకోని వారు 222, ఈ కేవైసీ చేపించుకొని వారు 96 మంది రైతులు ఉన్నారు. దీని కారణంగా వారు కొన్ని విడతలు లబ్ధి పొందలేదు. అట్టి వారి కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతోంది. తేది 16 స్థలం. రైతు వేదిక, కొదురుపక గ్రామాలు: కొదురుపాక, కొత్తపేట, మల్లాపూర్, మన్వాడ, నర్శింగపూర్, నీలోజిపల్లి, వెంకట్రావు పల్లి.తేది 19 స్థలం రైతువేదిక బోయినిపల్లి గ్రామాలు: బోయినిపల్లి, బూరుగుపల్లి, మల్కపుర్, తడగొండ, అనంతపల్లి, రామన్నపేట ,20 తేదీ స్థలం రైతు వేదిక కొరెం, గ్రామాలు: కోరెం, వర్దవెల్లి, దుంద్రపల్లి, స్తంబంపల్లి, గుందన్నపల్లి,21 తేదీ స్థలం రైతు వేదిక విలసాగర్ గ్రామాలు విలసాగర్, దేశాయ్ పల్లి, జగ్గారావుపల్లి, మర్లపేట, రత్నంపేట, రైతులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి ప్రణీత తెలిపారు.

## కాల పరిమితి తగ్గించి జూనియర్ అధికారులకు పదోన్నతి కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కోల్ ఇండియా మాదిరి సింగరేణి సంస్థలో కూడా అధికారుల పదోన్నతిలో కాలపరిమితిని తగ్గించి జూనియర్ అధికారులకు పదోన్నతి కల్పించాలని గురువారం ఆర్జీ-3, ఏపిఏ ఏరియాల ఇంటర్నల్ అండర్ మేనేజర్లు ఇంజనీర్లు వెల్ఫేర్ ఆఫీసర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్. వెంకటరమణ కి వినతి పత్రం అందజేశారు. 2007వ సంవత్సరం నుండి కోల్ ఇండియా లో ఇంటర్నల్ అండర్ మేనేజర్లు, ఇంజనీర్లు, వెల్ఫేర్ ఆఫీసర్ కీ సంవత్సర కాలం పూర్తికాగానే ఇ-2 నుండి ఇ-3 కి పదోన్నతి కల్పిస్తున్నారని, కానీ సింగరేణి లో ఇ-2 నుండి ఇ-3 కి మూడు సంవత్సరాల కాల పరిమితి తో పదోన్నతి కల్పిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా మాదిరి సింగరేణి సంస్థ లో కూడా అధికారుల పదోన్నతి లో కాలపరిమితిని తగ్గించి పదోన్నతి కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్లు అండర్ మేనేజర్లు, ఇంజనీర్లు ఏ.నర్సింహమూర్తి, టి.కుమారస్వామి, ఎస్ కె.షరీఫ్ , పిట్టల రమేష్ , కేత అనిల్ కుమార్ , విజయ్ కుమార్ సోనీ , కోట రమేష్ , ఎన్. క్రాంతి కుమార్, వినోద్ రావు , అశోక్ రెడ్డి , అనంతుల శ్రీనివాస్ , కె.రవి , ఎస్.రమేష్ , సిహెచ్.సంజయ్, అజయ్ , వెంకటేశం, కృష్ణమూర్తి, శ్రీధర్, పి. రాజేశం లు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయి

**సూర్య,రాయికల్**

క్రీడలు యువతకు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని రాయికల్ తహసిల్దార్ ఎమ్ఎ ఖయ్యుం అన్నారు.రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో క్రీ శే ఎంబారి గంగారెడ్డి లక్ష్మీ స్మారకార్థం వారి కుమారుడు తాజా మాజీ వార్డు సభ్యులు ఎంబారే సురేష్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా గురువారం సాయంత్రం ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం,డాక్టర్ గురువారెడ్డి,డాక్టర్ మల్లారెడ్డి లు హాజరయ్యారు.విజేతలకు మేమేంటోలు అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడం వల్ల చెడుదారులు



పట్టకుండా ఉంటారని,అలాగే సామాజిక సేవా కార్యక్రమాలు చేసి గ్రామానికి మంచి పేరు తేవాలని వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని,క్రీడలు ఆడడం వల్ల మానసిక ఒత్తిడి దూరమై ఆరోగ్యంగా ఉంటారని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడలు ఆడడం వల్ల బిపి, షుగర్ లాంటి వ్యాధులు రాకుండా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం ఇద్దరు డాక్టర్లు వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ కు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అలాగే సామాజిక సేవకుడు మున్ను మాట్లాడుతూ యువత రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.అనంతరం సామాజిక సేవకుడు మున్నుకు డాక్టర్ రేట్ వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దండి భూమారెడ్డి, గోపి మాధవి రాజారెడ్డి, పునుగోటి వెంకటేశ్వరరావు,మండ రవి,పోరండ్ల రాజారెడ్డి, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు యువత పాల్గొన్నారు

## గంజాయి, దొంగతనం, హత్య కేసుల్లో నిందితులపైన సస్పెక్ట్ షీట్.
### - ఎస్సై. డి. సుధాకర్.

**సూర్య. ఇల్లంతకుంట.**

మండలంలోని గంజాయి కేసు, దొంగతనం కేసు,హత్య కేసుల్లో నిందితుల పైన సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసినట్లు ఎస్సై డి. సుధాకర్ తెలిపారు.గురువారం ఇల్లంతకుంట మండలం లో గంజాయి కేసుల్లో నిందితులైన రహీంఖాన్ పేటకు చెందిన మంతెన శ్రీకాంత్ ఏ చింటు, పెద్ద లింగాపూర్ కు చెందిన కురెళ్ళ వంశీ,ఇల్లంతకుంట కు చెందిన దొమ్మాటి అరవింద్, దొంగతనం కేసులో నిందితులైన తిప్పాపూర్ గ్రామానికి చెందిన కోడిముంజ రాజమౌళి, కోడిముంజ తిరుపతి లపై, దాచారం గ్రామానికి చెందిన దరిపెల్లి వంశీ హత్య కేసులపైన సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసినట్లు వివరించారు.మండలంలో ఎవరివైన ఇకపైన నేరాలు చేసినట్టు అయితే వారిపైన కూడా షీట్స్ ఓపెన్ చేయబడుతుందని,ఏవరు కూడా చట్ట వ్యతిరేక పనులు చేయరాదని,సత్ప్రవర్తనతో ఉండాలని ఎస్సై సూచించారు.

## పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సహృదయ్ ఫౌండేషన్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ 22 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు మా వంతుగా ఇలా సహకారం అందించాం అని పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులందరూ భాగస్వామ్యులై ప్రభుత్వ పాఠశాలను ముందంజలో ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మోహన్ రెడ్డి,నాయకులు సంగ మహిపాల్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.



## చల్లూరులో నేటి నుంచి శివాలయ ధ్వజస్థంభ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో రూ. 60 లక్షలతో నూతనంగా నిర్మించిన శివాలయం ధ్వజస్థంభ, విగ్రహ ప్రతిష్టపణ ఉత్సవాలు నేటి నుంచి (శుక్రవారం) నుంచి 19వరకు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ వాలా బాలకిషన్ రావు తెలిపారు. దేవాదాయ శాఖ నుంచి రూ. 25 లక్షలు, దాతల విరాళాలు రూ. 35 లక్షలు మొత్తం 60 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. నేడు గోపూజ, గ్రామ పర్యాటన శోభాయాత్ర, సాయంత్రం విఘ్నేశ్వరపూజ, అఖండ దీపారాధన, గంగాపూజలు, 17న శనివారం మండల పూజ, నిత్యహవనము, మూలమంత్ర, నిత్య పూర్ణాహుతి, మహా రుద్రాభిషేకం, 18న ఆదివారం రోజు నవగ్రహ, ధాన్యాదివాస హవనం, వాస్తుపూజ, వాస్తుబలి, ఆలయ విగ్రహ కలశ, శిఖర కలశ పర్యగ్నీకరణం, 19న సోమవారం రోజు శ్రీ గణపతి, శ్రీ శివపార్వతుల, శిఖర ధ్వజస్థంభ యంత్ర ప్రతిష్టా, విగ్రహ ప్రతిష్టా, ప్రాణప్రతిష్టా, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

# దొంగతనాల నియంత్రణకై గ్రామ రక్షక దళాలు ఏర్పాటు
## - చందుర్తి సీఐ కిరణ్ కుమార్

**సూర్య కోనరావుపేట**

దొంగతనాల నియంత్రణకు గ్రామల్లో రక్షక దళాలను ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ కిరణ్ కుమార్ తెలిపారు.గురువారం కోనరావుపేట మండల వ్యాప్తంగా ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాలను అరికట్టేందుకు మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్ మర్తనపేటలో గ్రామ యువతతో దళాలను ఏర్పాటు చేసి కర్రలను, టార్చ్ లైట్లను సీఐ కిరణ్ కుమార్ చేతులో మీదుగా గ్రామరక్షక దళాలకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.... రక్షక దళాలు గ్రామాల్లో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. గ్రామాల్లో అనుమానితులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.రక్షక దళాలకు ఇచ్చిన కర్రలతో ఇతరులపై దాడి చేయవద్దని, తమను తాము రక్షించుకోవడానికి మాత్రమేనని సూచించారు. రక్షక దళాలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.







## నూతన ఎంపీడీవో గా పుల్లయ్య బాధ్యతల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పాత ఎంపీడీవో శంకర్ గన్నేరువరం మండలంకి బదిలీ కాగా నూతన ఎంపీడీవో జిల్లెల్ల పుల్లయ్య బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాల అభివృద్ధికై తనవంతు కృషి చేస్తానని మాట ఇచ్చారు. అలాగే ఎవరికైనా ఏమైనా ఇబ్బంది తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## భక్తుల ఇంటికే మేడారం సమ్మక్క - సారలమ్మ ప్రసాదం
### - పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టిన టీఎస్ఆర్టీసీ

**సూర్య, వీణవంక**

తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు ఒక పవిత్ర కార్యానికి టీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. గత జాతరలో మాదిరిగానే ఈసారి కూడా సమ్మక్క – సారలమ్మ అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తుల ఇంటికి చేర్చే సేవను అందిస్తోంది. ఈ మేరకు దేవాదాయ శాఖతో టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దేవస్థానం నుంచి అమ్మవార్ల ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమను భక్తులకు సంస్థ అందజేయనుంది. ఈ నెల 14 నుంచి 25వ తేది వరకు ఆన్‌లైన్/ఆఫ్ లైన్ లో అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని టీఎస్ఆర్టీసీ కల్పించింది. భక్తులు రూ.299 చెల్లించి సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్(కార్గో) కౌంటర్లలో, పీసీసీ ఏజెంట్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ల వద్ద మేడారం ప్రసాదాన్ని బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. లేదా %తీఎ.స్త్రఎ/న5తీయ%68 లింక్ పై క్లిక్ చేసి లేదా పేటీఎం ఇన్ సైడర్ యాప్ లోనూ అమ్మవార్ల ప్రసాదాన్ని ఆర్డర్ ఇవ్వొచ్చని తెలిపారు. మేడారం ప్రసాద బుకింగ్ కు సంబంధించిన పూర్తి వివరాలకు సమీపంలోని లాజిస్టిక్స్ కౌంటర్లను గానీ, టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్స్ 040-69440069, 040-69440000, 040-23450033 సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం కార్గో సదాశివ్, రీజినల్ మార్కెటింగ్ కరీంనగర్ రాజు, హుజురాబాద్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటర్ చంద్రమౌళి, మాదాసి సునీల్, బిక్షపతి, పత్తి సమ్మిరెడ్డి, పోరెడ్డి తిరుపతిరెడ్డి, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## సహృదయతను చాటుకున్న మాజీ సర్పంచ్ దంపతులు
### - నిరుపేద బాలికలకు బాసట....

**సూర్య, హుజురాబాద్ రూరల్**



తన స్వార్థం చూసుకునే ఈ రోజుల్లో గ్రామంలోని నిరుపేద బాలికల చదువు అండగా నిలుస్తూ వారి జీవితాలకు వెలుగునివ్వాలని ప్రయత్నిస్తూ తన సహృదయతను మాజీ సర్పంచ్ కోడికూటి శారద ప్రవీణ్ దంపతులు చాటుకున్నారు. హుజురాబాద్ మండలంలోని శాలపల్లి – ఇందిరానగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న 30 మంది బాలికలకు ఎల్ఐసి ఇన్సూరెన్స్ పాలసీని రూ. 5500 తన సొంత ఖర్చుతో బాలికలకు మాజీ సర్పంచ్ కోడిగూటి శారద ప్రవీణ్ లు చెల్లించారు. కాగా గురువారం 30 మందిలోని కొంతమందికి మొదటి విడతగా భీమా బాండ్ ను అందించారు. మిగతా పిల్లలకు మార్చి 5వ తేదీలోగా అందిస్తామని తెలిపారు. ఇలా గ్రామంలోని నిరుపేద బాలికల విద్య కోసం తన సొంత ఖర్చుతో భీమా బాండ్లు అందజేసిన సర్పంచ్ దంపతులను ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, గ్రామంలోని అందరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ఇలాంటి ప్రజా ప్రతినిధులు అభినందనీయులని అన్నారు. శారదా ప్రవీణ్ ల ఆలోచనలు ప్రతి ఒక్కరూ అభినందించాలని, ఇలాంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ గద్దల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండల పరిధిలోని గ్రామాలలో గురువారం విలేజ్ పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా చల్లూరు గ్రామ శివారులో ట్రాక్టర్ టిఎస్ %ా%2 యుఈ 11294808 నెంబర్ గల ట్రాక్టర్ ఇసుకతో లోడ్ తో ప్రయాణిస్తున్నాడు. ఆ ట్రాక్టర్ డ్రైవరును ఇసుక రవాణా చేయుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయా....? అని ఎస్ఐ ప్రశ్నించగా ఏమి లేవని, దొంగతనంగా మల్లారెడ్డిపల్లి మానేరు వాగు లో నుండి ఇసుక ను తరలిస్తున్నడనంతో ఆ ట్రాక్టర్ ను, డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి డ్రైవర్, ఓనర్ మేకల శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు. అక్రమంగా ఇసుకను ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.